# మైనర్ బాలికపై దారుణ అత్యాచారం

- పోలీసుల అదుపులోకి యువకులు..కేసు నమోదు
- నందివనపర్తిలో వెలుగు చూసిన అత్యాచార ఘటన



వివరాలు3లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 8 సెప్టెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10



# గుంతలమయమైన.. రహదారులు

మోమిన్ పేట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) మోమిన్ పేట్ ప్రాంతంలోనిరహదారులు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడిన ప్రతిసారీ రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు.వర్షంలో మరింత దారుణంరోడ్లపై గుంత ల్లో నీరు నిలిచిపోవడంతో చిన్న వాహనాలు ఇరుకుక్కపోతున్నాయి. పాదచారులు కూడా సురక్షితంగా నడవలేని స్థితి నెలకొంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి. మేము ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోంది” అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల డిమాండ్ రహదారులను తక్షణం మరమ్మతు చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

## యాలాల్ మండలంలో కలకలం





వివరాలు 5లో..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలిరావాలి

- హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు తీర్చడానికి గోదావరి జలాలు
- నేడు కోకాపేట, గండిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- గండిపేటలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, డిసిపి చింతమనేని శ్రీనివాస్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి

వివరాలు3లో..





# చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేసిన పూజారులు

వివరాలు 2లో..

## మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మి గూడా హౌసింగ్ బోర్డ్ కాలనీలో లడ్డు వేలంపాటలో 1.56 లక్షలకు రమేష్, కరుణాకర్ కైవసం






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి గూడా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని నిమర్జనం సందర్భంగా లడ్డు వేలం పాటలో 1 లక్షల 56 వేలకు శ్రీ అక్షర స్కూల్ యాజమాన్యం రమేష్ ముదిరాజ్, కరుణాకర్ లు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న రమేష్ ముదిరాజ్ కరుణాకర్ లను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుని లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామి వారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, అనిల్, బబ్లు, నరేష్, మాధవరెడ్డి, దివాకర్, ప్రసాద్, జగదీష్, జగన్, షరీఫ్, సుబిన్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవాల్లో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్రతాప్..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రుల్లో భాగంగా భక్తులచే పూజాలందుకున్న గణనాదుల ప్రతిమలు పెద్ద ఎత్తున భక్తుల కోలాహలం నడుమ నిమజ్జనానికి తరలి వెళ్ళాయి. చివరి రోజు బాపూజీనగర్ లోని ఆలయంతో పాటు పలు విగ్నేశ్వర మండపాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్యఅతిధిగా హాజరై పూజలు చేసారు. అనంతరం నిమజ్జనం ఊరేగింపులు ప్రారంభించారు. పోలీసుల సూచన మేరకు ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో స్థానిక భక్తులు కిషన్, శ్రీకాంత్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డు స్వంతం చేసుకున్న లండన్ భక్తుడు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి సాయిపద్మజ ఎవెన్యూ కాలనీలోని గణపతి దేవాలయంలో నవరాత్రులు పురస్కరించుకొని నిర్వహించిన వేలం పాటలో నవరాత్రులు వినాయకునితో పాటు పూజలు అందుకున్న పరమ పవిత్రమైన లడ్డును లండన్ వాసి సంకీర్త్, స్థానిక భక్తులు డింగిల్, శ్రెయ, క్రిష్ రాజ్ లు సంయుక్తంగా 52వేలకు స్వాధీనం చేసుకున్నారు. ఈ లడ్డు వేలంపాట గణపతి మండపం వద్ద ఆద్యంతం ఉత్కంఠగా కొనసాగింది. ఈ వేలంపాటలో కాలనివాసు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తన చిన్న నాటినుండి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటు ఉన్నత చదువులు చదువుకొని గణపతి దేవుని ఆశీర్వాదం తో లండన్ లో ఉద్యోగం సాధించి స్థిరపడిన తాను వీడియో కాల్ ద్వారా తల్లిదండ్రులతో వేలంపాటలో పాల్గొని ఆ గణపతి దేవుని పవిత్ర ప్రసాదమైన లడ్డును స్వాధీనం చేసుకోవడం ఎంతో సంతోషం కలిగించిందని భక్తుడు ఫోన్ లో తెలిపారు.

# అలుపెరుగని ఉద్యమాల పోరాట యోధుడు ఇటికె శ్రీకిషన్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** మాదిగ హక్కుల దండోరా ఉద్యమంలో గత 20సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు చేస్తు, పేదల పక్షపాతిగా పేరుగడించిన ఇటికె శ్రీ కిషన్ రాబోయే తరాలకు ఆదర్శవంతమైన నాయకుడు అని ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆది నుండి మాదిగ హక్కుల దండోరా ఉద్యమాలకు అత్యంత నమ్మకమైన ఉద్యమకారుడుగా కొనసాగుతున్నాడని, వర్గీకరణ సాధించడానికి ఎం ఆర్ పి ఎస్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఉద్యమ నేత అని అన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీల హక్కుల సాధన కోసం జరిగినఅనేక మిలిటెంట్ పోరాటాలకు నాయకత్వం వహిస్తు జైలు నిర్బంధాలను అనుభవించి పోలీసుల అక్రమ అరెస్టులను ఎదుర్కొన్న గరుడు కట్టిన పోరాట వాది అని ఆయన సేవలు కొనియాడారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేద వర్గాలకు మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన అన్నా అంటే నేనున్నానని ప్రజల పక్షాన నిలబడే ప్రజాగొంతుక అని, మాదిగలకు ,మాదిగ ఉప కులాలకు, వర్గీకరణ ఫలాలు రాజ్యాంగబద్ధంగా సమన్యాయం జరగాలని కొట్లాడిన హక్కులనేత, జిల్లాలో దళితులకే గాక అన్ని వర్గాలకు అండగా నిలబడుతు మడమ తిప్పని ప్రజా నాయకుడిగా పేరు పొందిన ప్రజాస్వామ్య వాది, నేటి యువతరానికి స్ఫూర్తి, ఆదర్శవంతమైన సుపరిచిత పోరాటాల నాయకుడు




అని అన్నారు. అదేవిదంగా శ్రీ కిషన్ మాట్లాడుతు తన శ్వాస ఉన్నంతకాలం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల హక్కుల ఆశయాల సాధన కోసం మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో ప్రయాణించడమే ప్రథమ కర్తవ్యంగా పోరాడుతానని, తన జీవితాన్ని దళిత సమాజం కోసం అంకితం చేస్తానని పేర్కొన్నారు.

# చంద్ర గ్రహణం సందర్బంగా ఆలయాలు మూసివేసిన పూజారులు




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగాి కింద్రాబాద్, తిరుమలగిరి, కంటోన్మెంట్, బోయి నపల్లి, బొల్లారం, అల్వాల్, ఈస్ట్ మారేడ్ పల్లి తదితర ప్రాంతాలలోని పలు ఆలయాలను మధ్యాహ్నం 1గంటకు మూసివేసినట్లు ఆయా ఆలయాల పూజారులు, అధికారులు ప్రకటించారు. ఆలయాలలో మధ్యాహ్నం1గంటలోపు నిత్య కైంకర్యాలు, నివేదన పూర్తి చేసిన అనంతరం ఆలయ ద్వారబంధనం చేసి, ఆలయ ప్రధాన ద్వారాలను మూసివేశారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 4గంటలకు ఆలయాలలో సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి, అభిషేకాల అనంతరం ఉదయం 6గంటల నుండి భక్తులకు దైవ దర్శనాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయాల పూజారులు, అధికారులు తెలిపారు. హిందు సాంప్రదాయాల ప్రకారం సంపూర్ణ చంద్ర గ్రహణ సమయాన్ని అశుభంగా భావిస్తు వివిధ దేవాలయాలలో పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించరు. అయితే గ్రహణాల సమయంలో అన్ని ఆలయాలు మూసివేయడం సర్వసాధారణం. ఈ నేపథ్యంలో నగరంలో నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ తాడ్ బంద్ దేవస్థానం మూసివేస్తున్నట్లు ఆలయ ఈఓ నరేందర్ ప్రకటించారు. అదేవిధంగా మరికొన్ని దేవాలయాలైన వెంకటేశ్వర స్వామి ఆలయం, సీతారాంపురం శివ పంచాయతన ఆలయం, కంసారీ బజార్ లోని శ్రీ రాములోరి దేవాలయం మూసి వేసినట్లు సంబంధిత ఆలయాల పూజారులు తెలిపారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున ఆలయాల శుద్ధి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దైవ దర్శనానికి అనుమతి ఇవ్వనున్నట్లు పలు ఆలయాల అధికారులు, పూజారులు తెలిపారు.



# పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకం కావాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల దూబే కాలనీ మెయిన్ రోడ్డు వద్ద నిరూస బ్యాంక్వెట్ హాల్ లో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ అధ్యక్షతన బీసీ కులాల, బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. 80 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ఆర్ధికంగా తీవ్రమైన అన్యాయం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత పాలకుల బీసీల పట్ల వహించిన నిర్లక్ష్యం వలన బీసీలకు నష్టం జరిగిందని, ఒక గొప్ప సంకల్పంతో పోరాడి కృషి చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిన ఘనత సీఎం కి చెందుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగా బీసీలకు వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ అరుణ్, ఓ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మహిపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,



ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సైదులు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలి రావాలి

- హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు తీర్చడానికి గోదావరి జలాలు
- నేడు కోకాపేట, గండిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- గండిపేటలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, డిసిపి చింతమనేని శ్రీనివాస్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలి రావాలి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కోకాపేట ఔటర్ రింగ్ రోడ్డు ట్రంపెట్ యాడ్ ను ప్రారంభించి, అనంతరం గండిపేట జలాశయం వద్ద గోదావరి జలాల తరలింపు శంకుస్థాపన చేయడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వస్తుండడంతో ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తో కలిసి గండిపేట జలాశయం వద్ద ఏర్పాటుచేసిన పైలాన్ తో పాటు సభ స్థల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి అవసరాలు తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ వారి సౌజన్యంతో 7360 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే గోదావరి తాగునీటి సరఫరా పథకం పేస్టు పేస్ 3 భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్లను నింపడం మూసీ నది పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం జరుగుతుందన్నారు. కోకాపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 1%బా% ట్రంప్ యాడ్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం గండిపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఏసిపి రమణయ్య గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, ముంగి జైపాల్ రెడ్డి, బుర్ర బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, కృష్ణారెడ్డి, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ టెక్నికల్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## అసిస్టెంట్ ప్రొఫెసర్ పోరండ్ల సంతోషకు బెస్ట్ టీచర్ అవార్డు




**మేడ్చల్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)**మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి పట్టణ పరిధిలోని సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అభినందన పత్రాలను సంస్థ చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అందజేశారు. టెక్నికల్ కళాశాలలోని సిఎస్ఈ విభాగంనికి సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పోరండ్ల సంతుజకు చైర్మన్ గోపాల్ రెడ్డి బెస్ట్ టీచర్ అవార్డును అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఉపాధ్యాయుల ఉత్తమ బోధన ప్రారంభం చూపుతుందని సంస్థ చైర్మన్ గోపాల్ రెడ్డి అన్నారు. తనకు బెస్ట్ టీచర్ అవార్డు ప్రధానం చేసినందుకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోరండ్ల సంతుజ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాగిరెడ్డి గూడ గ్రామంలో ఘనంగా గణేష్ నిమజ్జనం శోభ యాత్ర

## హైట్రిక్ గా గణపతి లడ్డు ప్రసాదం వేలంపాటలో దక్కించుకున్న మల్ల మొల్ల శ్రీకాంత్
## గణేష్ ఉత్సవాలలో పాల్గొన్న మొయినాబాద్ సీ ఐ పవన్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్: సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో శ్రీ గణేష్ యూత్ శోభయాత్ర అంగరంగ వైభవంగా శనివారం సాయంత్రం జరిగింది, అదే గ్రామానికి చెందిన మల్ల మొల్ల శ్రీకాంత్ గత 3 సంవత్సరాలుగా వినాయకుని లడ్డు వేలంపాటలో దక్కించుకుంటున్నాడు,1 లక్ష 35 వేలు రూపాయలు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఎస్ ఐ నరసింహారావు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



# మైనర్ బాలికపై దారుణ అత్యాచారం

- పోలీసుల అదుపులోకి యువకులు..కేసు నమోదు
- నందివనపర్తిలో వెలుగు చూసిన అత్యాచార ఘటన



**యాచారం, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)**: అభం శుభం తెలియని మైనర్ బాలికను ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో  ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆదివారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు నందివనపర్తి గ్రామానికి చెందిన  గడల క్రాంతి (27), భాషమోని క్రాంతి (25) ఈ అత్యాచార దారుణానికి ఒడిగట్టారు. అదే గ్రామంలోని ఓ మైనర్ బాలికను మాయమాటలతో లోబర్చుకొని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. బాలికను బైక్ పై ఊరవతల ఉన్న ఓ గెస్ట్ హౌస్ లోకి తీసుకెళ్లి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో బాధితురాలైన  మైనర్ బాలిక  తన వద్దనున్న ఫోన్ తో 100 నెంబర్ కు కాల్ చేసింది. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసుల రాకను గమనించి అత్యాచారానికి ఒడిగట్టిన ఇద్దరు యువకులు అక్కడినుంచి తప్పించుకొని పారిపోయారు.  ఆదివారం బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు యువకుల్ని అదుపులోకి తీసుకొని విచారించారు.  అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

# ఘనంగా మిట్ట వెంకట రంగారెడ్డి జన్మదిన వేడుకలు

**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి జన్మదిన వేడుకలు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో దత్తాత్రేయ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా సీక్రెట్స్ ఆఫ్ నేచర్ లో శిక్షణ అభ్యాసం చేసిన సీనియర్ బ్యాచ్ సభ్యులు అలాగే సత్యసాయి సేవాసమితి సభ్యులు ప్రముఖ ఆర్టిస్ట్ బిత్తిరి సత్తి చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మిట్ట వెంకట రంగారెడ్డి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలని ఉద్దేశంతో సీక్రెట్స్ ఆఫ్ నేచర్ యోగ ద్వారా ఎందరో శిక్షణ పొంది సంపూర్ణ ఆరోగ్య పొందారని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవను అందించాలని వారు ఆకాంక్షించారు.




# పెత్తందారీ వ్యవస్థను పెకిలించేందుకు పిడికిలి బిగించిన ధీశాలి రావి నారాయణరెడ్డి

**వందల ఎకరాల భూమిని రైతులకు పంచిన ఉదార స్వభావి**

**నిజాం ప్రభుత్వంపై ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం**

**రజాకర్ల ఆగడాలను అరికట్టేందుకు గెరిల్లా దళాలను ఏర్పాటు చేసిన ధైర్యశాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అందోజు రవీంద్రా చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో సాంస్కృతికోద్యమాన్ని రాజకీయోధ్యమంగా మలచిన సమరయోధుడు రావి నారాయణరెడ్డి సేవలు ఈ నేలపై అజరామరం అని, భావితరాలకు ఆయన ఆదర్శనీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ టు సిపిఐ పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు సాయుధ పోరాట సమయంలో తన సొంత భూమి వందల ఎకరాలు రైతులకు పంచిన ఉదార స్వభావి అని,1952 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ లోకసభ స్థానం నుండి పోటీ చేసి నెహ్రూ కన్నా అధిక ఓట్లతో గెలిచి పార్లమెంటరీ రాజకీయ రంగంలో చరిత్ర సృష్టించాడన్నారు.1946- 48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో మత దురహంకారులైన రజాకర్ల ఆగడాలను అరికట్టడానికి అజ్ఞాతంగ ఎన్నో గేరిల్లా దళాలను ఏర్పాటు చేశాడన్నారు. ఏడవనిజం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి చూపునిచ్చిన జననేతగా ప్రసిద్ధి చెందాడు, తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ పార్టీలో చాలా కాలం పని చేశాడు, రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం ఎంతో శ్రమించాడు. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయంగా నిలిచిపోయిందన్నారు. మహాత్మా గాంధీ హైదరాబాద్ కు వచ్చినపుడు తన భార్య సీతాదేవితో వెళ్లి కలసి తన భార్య ఒంటిపై ఉన్న నగలు అన్నిటిని తీసి గాంధీ చేతిలో పెట్టి హరిజనసేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించాడన్నారు. నేటి యువత రావి నారాయణరెడ్డి నీ స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీర్ హరిసింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, కాటి అరుణ, వట్టి నవనీత, వేషాల నరసింహ, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, పేరాల గోపి, సుధాకర్, గడ్డం నరసింహ, కమాండర్స్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## పామెన వార్డులో సమస్యలు పరిష్కరించండి

**- బిఆర్ఎస్ నాయకుడు రాజ్ కుమార్ గౌడ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డులో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకుడు రాజ్ కుమార్ గౌడ్ కోరారు. గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమైందని రోజు విద్యార్థులు రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పామెన వార్డులో గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువ అయిందని గ్రామంలో చిన్నపిల్లలకు జ్వరాలు వ్యాపిస్తున్నాయని అన్నారు. వార్డులో వీధి దీపాలు వెలగడం లేవని చాలావరకు కాలిపోయాయని వెంటనే సరి చేయాలన్నారు. చిన్నచిన్న గల్లీలో పిచ్చిమొక్కలు ఎక్కువగా ఉన్నాయని మున్సిపల్ సిబ్బందికి చెప్తే మేము రోడ్లు మాత్రమే శు భ్రపరుస్తామని పిచ్చి మొక్కలు పీకే పని మాది కాదని మున్సిపల్ సిబ్బంది చెప్తున్నారని అన్నారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్న గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చలే నాధుడే కరువయ్యారన్నారు. మున్సిపల్ అధికారులు వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

## ఇనాంగూడ చెరువులో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల్లో కొలువై ఉన్న మూడు ఫీట్ల కన్నా ఎత్తయిన వినాయక విగ్రహాలు1358 ఇనాంగూడా చెరువులో ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించినట్లు అబ్దుల్లా పూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.అశోక్ రెడ్డి తెలిపారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బంది పకడ్బందీ చర్యలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు.

# పింఛన్ల పెంపును తక్షణం అమలు చేయాలి

**- స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**- 'చల్లో కొల్లూరు - మహా గర్జన'లో మంద కృష్ణ మాదిగ హెచ్చరిక**

**- మహా గర్జన వెలిమెల ప్రమోద్ మాదిగ ఆధ్వర్యంలో**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా పింఛన్ల పెంపును తక్షణం అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మహాసభ వెలిమెల ప్రమోద్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొల్లూరులోని బీఆర్జీ ఫంక్షన్ హాల్లో 'చల్లో కొల్లూరు - మహా గర్జన' పేరుతో ప్రజాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్దులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 21 నెలలు పూర్తయ్యాయన్నారు. ఆయన విజయం కుటుంబం, సామాజిక వర్గం వేసిన ఓట్లు కారణం కాదన్నారు. 55 లక్షల పేద ప్రజలు పింఛన్ పై నమ్మకంతో వేసిన ఓట్లే ఆయన గెలుపునకు కారణమన్నారు. ఎన్నికల ముందు 45 లక్షల మంది పింఛన్దారులు ఉన్నారన్నారు. అప్పటి నుంచి మరో 10 లక్షల మంది అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6,000, వృద్ధులు, వితంతువులు, నిరాశ్రయ మహిళలు, ఒంటరి మహిళలు రూ.4,000 పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చారన్నారు.ప్రభుత్వానికి తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్నారు అయినా, అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం రెండూ తమ బాధ్యతలలో విఫలమయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచలేదన్నారు. కేసీఆర్ డిమాండ్ చేయడం లేదన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజున పెంచిన పింఛన్లు జమ చేస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఓట్లు గెలవడానికి చేసిన రాజకీయ స్టంట్ తప్ప మరేమీ కాదన్నారు. తనను నమ్మి ఆశలు పెట్టుకున్న 55 లక్షల మందికి ద్రోహం చేసినట్టేనన్నారు. ఇది పేద కుటుంబాల నుంచి వచ్చిన పింఛన్దారుల పోరాటం అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఇద్దరికి ఈ బాధ తెలియడం లేదన్నారు. పింఛన్ పై ఆధారపడిన కుటుంబం నుంచి వచ్చిన వాడిని కాబట్టి ఈ బాధను అర్థం చేసుకున్నానన్నారు. అందుకే జూలై 15 నుంచి తెలంగాణాలోని గ్రామగ్రామాన పర్యటిస్తున్నానని తెలిపారు. ఇకపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో ధర్నా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ - విజయవాడ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొల్లూరు గ్రామ అధ్యక్షులు వై ప్రమోద మాదిగ మాట్లాడుతూ చిన్నారుల గుండె సమస్యలపై పోరాటం చేసిన మహానుభావుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. పింఛన్ పెంపును ఇక ఎంత మాత్రం ఉపేక్షించడానికి వీల్లేదన్నారు. ఈ మహా గర్జనలో తెలంగాణ నుంచి భారీగా ప్రజలు తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ఇన్చార్జ్ వీఎస్ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# జనచైతన్య కాలనీ అధ్యక్షుడిగా అంబోజి అనిత జగదీష్ యాదవ్

**అబ్దుల్లా పూర్ మెట్టు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జన చైతన్య కాలనీ నూతన కమిటీ పాలకవర్గానికి ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఎన్నికల్లో కాలనీ అధ్యక్షుడిగా అంబోజి అనిత జగదీష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా ఎర్రవోతు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంద్రవత్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, జనరల్ సెక్రెటరీగా గంగిరెడ్డి వీణ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీగా గుండా సునీత శ్రీశైలం, దేనిది స్వాతి సిద్ధప్ప రెడ్డి, నారెడ్ల సుష్మా రాజశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారిగా దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీగా పల్ల లోహిత్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా జొన్నాడ జలంధర్ రెడ్డి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తాజా మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ విచ్చేసి నూతన



కమిటీకి అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ పాలకవర్గం కాలనీ అభివృద్ధికి పాటుపడాలని వారు సూచించారు.

# విగ్నేశ్వరుడు వద్ద వేలం పాటలో లడ్డు దక్కించుకున్న కందుకూరు మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 07,(ప్రజా జ్యోతి)** నేదునూరు గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవరాత్రులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండపం వద్ద వినాయకుని లడ్డు వేలం పాట ప్రతిసారి పాడినట్టుగా ఈసారి కూడా కులాలకు, మతాలకు అతీతంగా దేవుడు అందరికి సమానం అనే భావంతో విగ్నేశ్వర మహారాజు పెద్ద లడ్డు లడ్డు 88 వేల రూపాయలకు కందుకూరు మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ దక్కించుకున్నారు. అదేవిధంగా వినాయకుని చిన్న లడ్డును మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగాళ్ల పుష్ప దర్శన్ గారు 48 వేల రూపాయలకు దక్కించుకున్నారు. వీరికి అంబేద్కర్ యువజన సంఘం వినాయకుని కమిటీ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం చేసి వారికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వినాయకుని కమిటీ సభ్యులు తెలియజేసినారు. శోభయాత్రలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బుడ్డీరపు శ్రీనివాస్, డైరెక్టర్ సాదా పాండు రంగా రెడ్డి, గ్రామ నాయకులు బాలయ్య, సురేష్, సంజీవ, రాకేష్, రాములు,జగన్, పాండు,మహేష్, సుధాకర్, అజారోద్దీన్, పర్వేజ్, ఆమెర్ బేగ్, ఇలియాజ్, కృష్ణా, నాగరాజు మరియు యువజన సంఘాలు,గ్రామ ప్రజలందరికి వినాయక మండపం కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

## - యాలాల్ మండలంలో కలకలం,

**యాలాల్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** భూమి మీద మంచోళ్ళకే చెడ్డ సావొస్తుంది వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని రస్నానం లోని ప్రజలు చర్చించుకున్నారు.ఆ గ్రామంలో ఓ వృద్ధ దంపతు లు ఆత్మహత్యకు పాలుపడడమే ఈ చర్చకు కారణం ఆ ఊరిలో మంచి పేరు ప్రతిష్టలు కలిగిన దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన ప్రాథమిక సమాచారం మేరకు గ్రామానికి చెందిన మంచన్పల్లి శ్రీనివాస్ రెడ్డి.(60) భాగ్యమ్మ(55) దంపతులు వీరికి ఇద్దరి కుమారులు కరుణాకర్ రెడ్డి. దయాకర్ రెడ్డి.లు ఉన్నారు కుమారులకు ఇద్దరి పెళ్లిళ్లు కాలేదు వీరికి ఐదు ఎకరాలు అసైన్డ్ భూమి రెండు ఎకరాల పట్టా భూమి ఉండేది కొన్ని నెలల క్రితం రెండు ఎకరాల భూమిని అమ్మేశారు.ఇందులో కొంత డబ్బు నుంచి పెద్ద కుమారుడు వేరే ఊర్లో చిన్న వ్యాపారం చేస్తూన్నారు.చిన్న కుమారుడు తల్లి తండ్రుల వద్దే ఉంటున్నాడు. కుటుంబంలో గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ గొడవల వల్ల మనస్థాపం చెంది ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కాగా శనివారం రాత్రి కూడా ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం ఆదివారం శ్రీనివాస్ రెడ్డి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డగా అతని భార్య సమీపంలోనీ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. గ్రామంలో ఉన్నంతలో శ్రీనివాస్ రెడ్డి భాగ్యమ్మలు మంచిగానే బతికారు.శ్రీనివాస్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి పూర్వంలో ఉమ్మడి రాస్నం గ్రామానికి ఉప సర్పంచ్ గా పనిచేశారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు.ఇంత మంచిగా బతికినా దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది.ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదం నింపింది మరోవైపు విషయం





తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.అయితే దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు.

# నాగసముందర్ ఎంపీటీసీగా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

## - గండికోట సర్వేశం,

**ధారూర్ సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి)** ఎంపీటీసీ ఎన్నికలలో నాగసముందర్ ఎంపీటీసీగా ప్రజలు అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అనుబంధ గ్రామం అల్లాపూర్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని గండికోట సర్వేశం,ఆదివారం అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమంలో పాల్గొన్నానని గ్రామంలో అందరిని కలుపుకొని పోయినట్లు గ్రామానికీ చేయవలసిన పనులపై మంచి అవగహన ఉన్న సీనియర్ నాయకుడు మంచి మనస్తత్వం ఉన్న సీనియర్ నాయకునికి గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే తప్పకుండా ఎంపిటిసిగా పోటీ చేస్తానని ప్రజలు అవకాశం ఇస్తే అందరికి అందుబాటులో ఉండి సేవలు చేస్తానని ఆయన తెలిపారు.



# వినాయక నవరాత్రులకు, నిమజ్జననికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## - చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రులకు నిమజ్జననికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి.గణేష్ నవరాత్రి ఉత్సవాలకు నిమజ్జనానికి సహకరించిన జిహెచ్ఎంసి, పోలీసు అధికారులకు, హెచ్ఎండబ్ల్యూస్, మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, ప్రింటర్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, హిందూ బంధువులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుత ున్నమన్నారు.రాజేంద్రనగర్ గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు వై శ్రీధర్,బొక్క బాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్,జగన్,రఘు,మాల్ల రెడ్డి,వేణు గోపాల్,బాలకృష్ణ తదితరులు.



# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్ ను కలిసినఎస్సీ స్టేట్ ప్రెసిడెంట్ కొండపల్లి రాములు



**మహేశ్వరం, సెప్టెంబర్ 07,(ప్రజా జ్యోతి)** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ను శనివారం రాత్రి రామగుండంలో ఎస్సీ స్టేట్ ప్రెసిడెంట్ కొండపల్లి రాములు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాల గురించి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్ కి వివరించారు. ఎస్సీల సమస్యలపై పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం 99 జీవో ని వెంటనే సవరించేలా చూడాలి



**కుల్కచర్ల మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 07 :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రం లో ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 3 లో ఉన్న మాల.మరియు 26 అనుబంద కులాలకు రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు ఉపాధ్యక్షులు కే. అంతారం రాములు తెలుపడం జరిగింది వర్గీకరణ విషయం లో చూపిన జీవో నెంబర్ 99 సవరించాలని జాతీయ మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లాలో నాలుగు నియోజక వర్గాలు వికారాబాద్, పరిగి,కొడంగల్,తాండూర్ ఎమ్మెల్యే కార్యాలయ లలో నిరసన తెలియడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జినల్ శ్రీనివాస్ పరిగి నియోజకవర్గ మాల మానాడు నాయకులు యాదయ్య శీను పూల శీను మరియు కొత్తపల్లి కావాలి కృష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

# గుంతలమయమైన రహదారులు.. ప్రజల ఆగ్రహం



**మోమిన్ పేట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్ ప్రాంతంలోనిరహదారులు గుంతలమయంగా మారి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడిన ప్రతిసారీ రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు.వర్షంలో మరింత దారుణంరోడ్లపై గుంతల్లో నీరు నిలిచిపోవడంతో చిన్న వాహనాలు ఇరుక్కుపోతున్నాయి. పాదచారులు కూడా సురక్షితంగా నడవలేని స్థితి నెలకొంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి. మేము ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణించాల్సి వస్తోంది'' అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల డిమాండ్రహదారులను తక్షణం మరమ్మతు చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. వర్షాకాలం పూర్తయ్యేలోపే రహదారులను సరిచేయాలని వారు కోరుతున్నారు.

# బండ్లగూడ జాగిర్ 18వ డివిజన్ ఆనంద్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**- 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేసిన డాక్టర్లు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 డివిజన్ ఆనందర్ నగర్ కాలనీలో లోని కొత్తగా నెలకొల్పిన రేనా క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.క్యుసిడి ల్యాబ్ అధినేత రవీందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్లు రమేష్, అల్టామస్, సునీల్, సంగీత, పూజ, ఆనంద్ నగర్, ధాత్రి కాలనీ వాసులకు దాదాపు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్ అలాంటి పరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు.రేనా క్లినిక్ చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ మండేలా రోగులను పరీక్షించే తగు చికిత్స నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉదయాన్నే లేచి వ్యాయామం, వాకింగ్, యోగా లాంటివి చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ కు అలవాటు చేసుకోవద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనంద్ నగర్ కాలనీ వాసులతో పాటు ధాత్రి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ ఆనంద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గాజుల చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజెన్లు కొంపెల్ల కామేశ్వరరావు, రామలింగం, శంకర్, ప్రసాద్ యాదవ్, కాలనీవాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ గ్రామ ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక



**దోమ సెప్టెంబర్ 07 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని ముదిరాజులు గ్రామ శివారులోని లూనార్ గార్డెన్ లో ఆదివారం నాడు సమావేశం కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల నియోజకవర్గ ముదిరాజ్ సంఘం సభ్యుల సమక్షంలో మోత్కూర్ గ్రామ నూతన ముదిరాజ్ సంఘం కార్యవర్గం ను ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా కొత్తపేట రాఘవేందర్,ఉపాధ్యక్షులు సవుర్ల జనార్ధన్,ఉస్నావాద కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి గా గోపాల్ గౌకు కార్యదర్శులు గా గూళ్ళ రాములు,ఎడ్ల రాములు,కోశాధికారి గా జీడి చెన్నయ్య కార్యవర్గ సభ్యులు గా పాలేపల్లి యాదయ్య,సంపలి చెన్నయ్య,గౌడు గోని పల్లి యాదయ్య,మడుగు మల్లేష్(ఫోటోగ్రాఫర్),బోయిని కృష్ణయ్య,మోదెగల చిన్న నరసింహులు సోషల్ మీడియా కన్వీనర్ సైదుగారి శివకుమార్ సలహాదారులు కొత్తపేట రామకృష్ణ ధనేశ్వర్,గెరిగెంటి కేశవులు,కొత్తపేట ఆనంద్,జీడి శంకరయ్య సంపెల్లి వెంకటయ్య లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సంధర్భంగా వీరిని శాలువా,కండువా పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ యొక్క కమిటీ కాలపరిమితి 2 సంవత్సరాలు ఉంటుందని,ఈ కమిటీ సభ్యులుముదిరాజ్ సంఘానికి సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలియజేశారు. అదేవిధంగా మోత్కూర్ మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని చెరువులు,కుంటలను చేపలు విడుచుటకు 2 సంవత్సరాల కాలానికి వేలం వేయడం జరిగింది.ఈ సందర్భంగా రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ. .ముదిరాజులు అందరూ ఐక్యత తో ఉండి తమ హక్కులను సాధించుకోవాలని తెలిపారు.అదేవిధంగా ముదిరాజులకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి ముదిరాజ్ భవన నిర్మాణానికి 1 ఎకరం భూమిని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో చందు ఐదిరాజ్,జి.మొగులయ్య, లింగయ్య,గుర్రప్ప,జి.కృష్ణయ్య ,రవికుమా ర్,చంద్రకాంత్,కిరణ్ ఎస్ మల్లేశం,ఎం మల్లేష్,డి.మొగులయ్య,వితల య్య,ంమేష్, నరేష్ మరియు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వార్డు గ్రహీత టీచర్



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అగ్రగన్యగా పనిచేసిన ఉపాధ్యాయులను మేలుకొలపడం జరుగుతుందని మోమిన్పేట్ మండల రెవెన్యూ అధికారి ఆర్ఐ గోవర్ధన్ గౌడ్అన్నారు ఆదివారం కలెక్టరేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వర్డ్ గ్రహీత వెంకటాయ టీచర్ను అంతగిరిపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని వృత్తిలో పనిచేసిన ఉపాధ్యాయుడు విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేయడం వారి అదృష్టం ఉపాధ్యాయుడు నిరంతరము విద్యార్థిగా పనిచేసినప్పు డే పిల్లలకు మంచి విద్యను అందించి అభివృద్ధి దిశలో తీసుకు వెళ్లడం ఎంతో ఘనియమైనదని పేర్కొన్నారు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన ప్రతి ఉపాధ్యాయునికి విద్యార్థులు ఎంతో అభినందించడం ఆప్యాయత అనురాగాలు పెంచుకోవడం ఒక ఉపాధ్యాయునికి మాత్రమే ఉన్నదని తెలిపారు మంచి ఉపాధ్యాయుని పేరు తెచ్చుకోవాలంటే సామాన్యమైన పని కాదని అన్నారు విద్యార్థులు తో ఐక్యత భావం పెంచుకొని వారికి అందించే విద్యను సరియైన క్రమశిక్షణలో నేర్పడం ఉపాధ్యాయునికి మాత్రమే సాధ్యమని అన్నారు

# బై బై గణేష

**మోమిన్ పేట్ సెప్టెంబరు 7 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులు పూజలు అందుకున్న గణేశుడు శనివారం రాత్రి గంగమ్మ చెంతకు చేరాఈ మోమిన్ పెట్ మండలంలోని చీమలదరి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నారు ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో బాలగంగాధర తిలక్ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా భారతీయుల ఐక్యత కోసం గణపతి ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు మన సనాతన ధర్మాన్ని సంస్కృతిని తెలిపే విధంగా గణపతి మండపాలను పిచ్చిది లో ఆధ్యాత్మికతను ఉట్టి పడే విధంగా చూసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు యువకులు యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలంపాటలో లడ్డును బంటు హనుమంతు 27 వేళకు ,చాకలి అశోక్ 25 వేళకు, లడ్డు దక్కించుకున్నారు



# కనక మామిడి దత్తాత్రేయ గణపతి నవరాత్రి ఉత్సవాలు

**- గత 9 సంవత్సరాలుగా వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న ఎన్ ఎన్ సి బ్రదర్స్**

**- గణపతి లడ్డు ప్రసాదం 5 లక్షలు**

**మొయినాబాద్ :సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో దత్తాత్రేయ ఆలయం దగ్గర గణపతి నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా శనివారం సాయంత్రం జరిగింది, దత్తాత్రేయ ఆలయ గణపతి లడ్డు కనకమామిడి గ్రామానికి చెందిన నదురుల చాకలి సత్తయ్య, సంతోష, కుమారులు ఎన్ ఎన్ సి బ్రదర్స్ గత 9 సంవత్సరాలుగా వేలంపాటలో హోరా హోరీగా పోటీపడుతూ వినాయకుని లడ్డూని 5 లక్షల రూపాయలకి ఎన్ ఎన్ సి బ్రదర్స్ కైవాసం చేసుకుంటున్నారు, పంచలింగాల చిన్న నరసింహారెడ్డి కుమారులు సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వేలం పాటలో వినాయకుని లడ్డు ప్రసాదంని 1 లక్ష 50 వేల రూపాయలకు దక్కించుకున్నారు, గణేష్ మండపం నిర్వాహకులు ఎన్ ఎన్ సి బ్రదర్స్ కి శాలువాతో సన్మానం చేశారు, వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో కనకమామిడి గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు,

